## క్లుప్తంగా

### ముగిసిన మల్లన్న కల్యాణోత్సవాలు

సైదాబాద్: కరణ్‌బాగ్‌లోని శ్రీమల్లికార్జున స్వామి ఆలయంలో పుట్టమన్నుతో స్వయం భువుగ వెలిసిన మల్లన్నస్వామి కల్యాణ, జాతర మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. మూడు రోజులుగా వేడుకగా నిర్వహించిన జాతర ఉత్సవాలు శుక్రవారం అమ్మవార్లకు బోనాలు, ఒడిబియ్యం సమర్పణతో ముగిశాయి. స్వామివారి దర్శనానికి భక్తులు తెల్లవారుఝాము నుంచే ఆలయానికి పెద్దసంఖ్యలో తరలివచ్చారు. మల్లన్నస్వామి కల్యాణ మహోత్సవం అనంతరం నిర్వహించే ఆచారాన్ని అనుసరించి భక్తులు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అగ్నిగుండంలో నడిచి మొక్కులు తీర్చుకున్నారు. జాతర చివరిరోజైన శుక్రవారం సాయంత్రం కరణ్‌బాగ్ పార్క్ నుంచి భక్తులు ఊరేగింపుగా తరలివచ్చి ఆలయంలో కొలువుదీరిన శ్రీరేణుకాఎల్లమ్మ, శ్రీనల్లపోచమ్మ, శ్రీమహంకాళి అమ్మవార్లకు బోనాలు, ఒడి బియ్యం సమర్పించారు. ముత్తయిదువులకు పసుపు, కుంకుమ, కొత్త గాజులు అందజేశారు. ముగింపు ఉత్సవాల్లో ఆలయ కార్య నిర్వాహణాధికారి వి.ఎస్.వి.సత్యనారాయణ, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

### బాలింతల మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి: కాంగ్రెస్



మలక్‌పేట పీఎస్ వద్ద కాంగ్రెస్ నాయకులు

మలక్‌పేట: ఏరియా ఆస్పత్రి ఘటనలో బాలింతల మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు సమీర్ వలీవుల్లా, గ్రేటర్ మైనార్టీ విభాగం చైర్మన్ షేక్ హర్షద్ డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని, ప్రభుత్వం వారిని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఆస్పత్రి వద్ద ధర్నా చేశారు. ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులను చాదర్‌ఘాట్ పోలీసులు అదుపులోకి తీసుకుని మలక్‌పేట పీఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... బాలింతలు సిరివెన్నెల, శివాని చావుకు కారణమైన వైద్యులు, సిబ్బందిపై కేసు నమోదు చేసి వారిని శిక్షించాలన్నారు. వైద్యుల నిర్లక్ష్యాని కప్పిపుచ్చుకునేందుకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. అరెస్ట్ అయిన వారిలో టీ పీసీసీ మైనార్టీ విభాగం వైస్ చైర్మన్ అష్ఫాక్ ఖాన్, టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్, కార్యదర్శి బాలకృష్ణయాదవ్, గంట్ల కృష్ణ, అస్లాం షరీఫ్ ఉన్నారు.


### 'కంటి వెలుగు'ను విజయవంతం చేద్దాం

నాగోలు: జీహెచ్‌ఎంసీ హయత్‌నగర్ సర్కిల్ పరిధిలో ఈ నెల 18 నుంచి నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పటిష్టంగా.. విజయవంతంగా నిర్వహించనున్నట్లు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మారుతీదివాకర్ తెలిపారు. శుక్రవారం నాగోలు డివిజన్ బైండ్స్ కాలనీలో కంటి వెలుగు నిర్వహించే దివ్యాంగుల కళా భవనాన్ని డీసీ మారుతీదివాకర్ ఇతర అధికారులు పరిశీలించారు. అధికారులు బాలరామ్‌రావు, ఏఎంఓహెచ్ శ్రీనివాస్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, మమత తదితరులు పాల్గొన్నారు.

**మన్సూరాబాద్ డివిజన్‌లో...**

మన్సూరాబాద్: కంటి వెలుగు రెండోదశ కార్యక్రమ కేంద్రాలను హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మారుతీదివాకర్ అధికారులతో కలిసి పరిశీలించారు. మన్సూరాబాద్ డివిజన్ భవానీనగర్ కమ్యూనిటీ హాల్, నాగోలు డివిజన్ పరిధి బ్లైండ్స్‌కాలనీలోని కమ్యూనిటీ హాళ్లను పరిశీలించారు. డీపీఓ బాలరామారావు, సర్కిల్ ఏఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీనివాస్, ఎస్‌ఎస్ చంద్రశేఖర్‌రెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్ మమత పాల్గొన్నారు.

### పారిశుద్ధ్య కార్మికులకు బీమా కల్పించాలి: సీఐటీయూ



హయత్‌నగర్: పారిశుద్ధ్య కార్మికులు తరుచు ప్రమాదాలకు గురవుతున్నారని, వారికి జీహెచ్‌ఎంసీ ప్రమాద బీమా కల్పించాలని, గాయపడిన వారికి వైద్య చేయించాలని రంగారెడ్డి జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డి, ఆలేటి ఎల్లయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం హయత్‌నగర్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడ్డ దుర్గమ్మ అనే మహిళ తన కాలును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఆమె కుటుంబాన్ని గ్రేటర్ అధికారులు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు నెలకు రూ. 26 వేల వేతనం ఇవ్వాలని, డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించాలని కోరారు. కార్మికుల సమస్యలను జీహెచ్‌ఎంసీ దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ నెల 20న జీహెచ్‌ఎంసీ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. దీనికి కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చుక్కమ్మ, అంజమ్మ, పద్మ, ప్రమీల, శ్రీరాముడు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబురాలు



ఎల్‌బీనగర్ అక్షర పాఠశాలలో...

సంక్రాంతి సంబరాలను ఎల్‌బీనగర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల్లో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా విద్యార్థులు వస్త్రధారణలతో విచ్చేసి పాఠశాలలో సందడి చేశారు. బొమ్మల కొలువులు, హరిదాసుల హడావిడి, గొబ్బెమ్మలు, గంగిరెద్దుల విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీలు నిర్వహించి అందంగా.. సందేశాత్మకంగా రంగవల్లులను తీర్చిదిద్దిన విద్యార్థినులను నిర్వాహకులు అభినందిస్తూ బహుమతులను ప్రదానం చేశారు.

– ఎల్‌బీనగర్ జోన్ బృందం



హస్తినాపురం రవీంద్రభారతి స్కూల్‌లో...



వనస్థలిపురం రవీంద్రభారతి పాఠశాలలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు



హయత్‌నగర్ రవీంద్రభారతి పాఠశాలలో బొమ్మల కొలువు...



హస్తినాపురం రేస్ మహిళా డిగ్రీ కళాశాలలో...



వనస్థలిపురం హైస్కూల్‌లో...



దిల్‌సుఖ్‌నగర్ భాష్యం పాఠశాలలో...



చైతన్యపురి రవీంద్రభారతి పాఠశాలలో...

# విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

హస్తినాపురం: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులను ఆదుకుని చదువులో వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. మీకోసం మేమున్నాము ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సంస్థ చైర్మన్ నారగోని శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో భూపేశ్‌గుప్తానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేటర్ సుజాతానాయక్ నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ హస్తినాపురం డివిజన్ అధ్యక్షుడు అండోజు



పుస్తకాలను పంపిణీ చేస్తున్న సుజాతానాయక్

సత్యంచారి, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, దుర్గమ్మ, నారాయణగౌడ్, లక్ష్మయ్య ముదిరాజ్, అనిమల్ శంకరయ్య, ఒంటిపాక శంకరయ్య, నారగోని కవిత, బిందు, అరవింద్, చందు పాల్గొన్నారు.

### కేలండర్ ఆవిష్కరణ

మన్సూరాబాద్: పెరిక కుల సంఘం ఎల్‌బీనగర్ జోన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కేలండర్‌ను ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్ద లింగయ్య, సీఎం మాజీ పీఆర్వో గటిక విజయ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డితో కలసి ఆవిష్కరించారు. ఎల్‌బీనగర్ జోన్ అధ్యక్షుడు సుందర వీరభాస్కర్ అధ్యక్షతన శుక్రవారం ఎంఈరెడ్డి గార్డెన్స్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘం నాయకులు దాసరి మల్లేష్, బొలిశెట్టి వీరయ్య, పరమేష, మల్లికార్జున్, అరేపూరి సత్యం, వెంకటేశ్వర్లు, రవి, భూలోకరావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీ

మన్సూరాబాద్: ప్రతిభావంతుల వికలాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో మన్సూరాబాద్ డివిజన్ పరిధి వీరన్నగుట్టలో లూయిస్ బ్రెయిలీ జయంతిని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, సంక కర్రలు, నూతన సంవత్సర కేలండర్లను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన చీకటి సూర్యుడు లూయిస్ బ్రెయిలీ అని కొనియాడారు. నిర్వాహకులు పాండరయ్య, రామచంద్రయ్య, రావు,



దివ్యాంగులకు ట్రైసైకిళ్లను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

పాండు, భాస్కర్, సుధాకర్, వెంకన్న, రవీందర్‌రెడ్డి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సందడిగా ముగ్గుల పోటీలు



విజేతలకు బహుమతులను అందజేస్తున్న కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



ఎస్‌బీఐ ఆఫీసర్స్‌కాలనీలో కార్పొరేటర్ భాగ్యలక్ష్మి...

చంపాపేట: సంక్రాంతి పర్వదిన వేడుకలు, రంగవల్లులు తెలుగు సంప్రదాయాలకు ప్రతీకలని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం చంపాపేట డివిజన్ కటకోనికుంట కాలనీలో రంగవల్లుల పోటీలను నిర్వహించారు. అందంగా ముగ్గులు వేసిన మహిళలకు ఎమ్మెల్యే బహుమతులను అందజేశారు. నాయకులు బీసుకుంట్ల సుదర్శన్ గౌడ్, మేకల సురేందర్ రెడ్డి, ఉషా, ఉమామహేశ్వర్, విజయలక్ష్మి, జంగయ్య, కట్టా వెంకటేష్ పాల్గొన్నారు.

**బీఎన్‌రెడ్డిలో...**

బీఎన్‌రెడ్డి డివిజన్ పరిధిలోని జక్కిడి రాంరెడ్డి కాలనీలో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. విజేతలైన మహిళలకు బహుమతులను అందజేశారు. కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు యాదిరెడ్డి, రాములు, నాగేందర్, వెంకటేశం, నాగేశ్వరరావు, నాయకులు సందీప్ రెడ్డి, విష్ణువర్దన్ రెడ్డి, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

**ఎస్‌బీఐ ఆఫీసర్స్ కాలనీలో**

మలక్‌పేట: బీజేపీ మహిళా మోర్చా మూసారంబాగ్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఎస్‌బీఐ ఆఫీసర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 30 మంది మహిళలు పోటీలలో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. లావణ్యకు మొదటి బహుమతిగా రూ. 5 వేలు, రిషితకు రెండో బహుమతిగా రూ. 3 వేలు, వందనకు మూడో బహుమతిగా రూ. 2 వేలు చెక్కు రూపంలో కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. మహిళా మోర్చా నాయకురాళ్లు అంబాబాయి, మనోహర, గిరిజ, లావణ్య, బీజేపీ నేతలు దేవేందర్, వై.సురేందర్, కొప్పుల దినేష్, చందు, ప్రవీణ్ పాల్గొన్నారు.



ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులను అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



### కల్యాణం.. కమనీయం

వనస్థలిపురం: చింతలకుంట జనప్రియహోమ్స్‌లోని శ్రీ గోదా పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీ గోదా, రంగమన్నార్ స్వాముల కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. శ్రీ త్రిదండి శ్రీనివాస వ్రతధర్ స్వామి ముఖ్య అతిథిగా విచ్చేసి భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. ఆలయ ఫౌండర్, చైర్మన్ పి.వి.నర్సింహారావు, మహేష్ బాబు, సాంబశివరావు, దుర్గాప్రసాద్‌రావు, శాంతప్ప, స్వరూప, సత్యవతి పాల్గొన్నారు.


# పతంగుల దుకాణాలు కిటకిట



పతంగులను కొనుగోలు చేస్తున్న యువకులు, చిన్నారులు

దిల్‌సుఖ్‌నగర్: అంబరాన్నంటే సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయి. అందరి ఇళ్లల్లో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. సంక్రాంతి రాకతో పతంగుల కొనుగోలు, ఎగుర వేయడంలో పిల్లలు, పెద్దలు బిజీబిజీగా మారారు. మలక్‌పేట్ నియోజవర్గం పరిధిలోని చిన్నాపెద్ద అనే తేడా లేకుండా పతంగుల పండగను సందడి చేసేందుకు సన్నద్ధం అయ్యాయి. ఉదయం నుంచే పిల్లలు పతంగులను ఎగుర వేస్తూ కనిపిస్తున్నారు. వివిధ రకాల పతంగులు మార్కెట్‌లో దర్శనమిస్తున్నాయి. ఆకర్షణీయమైన డిజైన్లు... సందేశాత్మక పతంగులు ప్రత్యేకంగా ఆకర్షిస్తున్నాయి. ధరలు కాస్త ఎక్కువైనా వెరైటీ పతంగులను కొనుగోలు చేస్తున్నారు.

- దిల్‌సుఖ్‌నగర్, ఆర్‌కేపురం, సరూర్‌నగర్, కొత్తపేట్, మలక్‌పేట్, సైదాబాద్, మాదన్నపేట్, ఐఎస్‌సదన్, కొత్తపేట, ఓల్డ్‌మలక్‌పేట్, అక్బర్ బాగ్, మీర్‌పేట్ తదితర ప్రాంతాల్లోని పతంగుల కోసం ప్రత్యేక దుకాణాలు ఏర్పాట్లు చేశారు. వీటిలో వివిధ పార్టీల నాయకుల ఫొటోలు, స్పైడర్ మ్యాన్, గుడ్లగూబ, అరుదుగా కనిపించే గద్దల చిత్రాలతో కూడిన పతంగులు దర్శనమిస్తున్నాయి. పతంగుల ధరలు రూ. 10 మొదలుకొని రూ. 400 వందల వరకు ధర పలుకుతున్నాయి.



వివిధ వెరైటీలలో గాలిపటాలు

# ఘనంగా సంక్రాంతి సంబరాలు



భోగి మంటలు...

మన్సూరాబాద్: బీఆర్‌ఎస్ మహిళా విభాగం ఎల్‌బీనగర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను నాగోలు డివిజన్ పరిధిలోని మినీ ఎగ్జిబిషన్ మైదానంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గొబ్బెమ్మలు, గంగిరెద్దుల విన్యాసాలు, భోగిమంటలు, ముగ్గుల పోటీలు, సంప్రదాయ వంటకాలు, హరిదాసు కీర్తనలు, పతంగుల రెపరెపలతో సందడిగా నిర్వహించుకున్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీఆర్‌ఎస్ మహిళావిభాగం కార్యకర్తలు వినూత్నంగా ముగ్గులు వేసి నిరసనను తెలియజేశారు. ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమలాసుధీర్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విభజన సమయంలో రాష్ట్రానికి దక్కాల్సిన ప్రాజెక్టులను



ఎల్‌బీనగర్‌లో పతంగులకు ఎగురవేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కమలా సుధీర్‌రెడ్డి

కేంద్రం ఇతర రాష్ట్రాలకు మళ్లించుకుందని మండిపడ్డారు. తెలంగాణపై కేంద్రం అనుసరిస్తున్న విధానాన్ని బీఆర్‌ఎస్ పార్టీ మహిళ కార్యకర్తలు ముగ్గుల రూపంలో చక్కగా వివరించారంటూ వారిని అభినందించారు. అనంతరం ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలకు బహుమతులను ప్రదానం చేశారు. మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్‌రెడ్డి, రమావత్ పద్మానాయక్, కర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ పోచబోయిన ఈశ్వరమ్మయాదవ్, మన్సూరాబాద్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నేతలు రంగేశ్వరీ, శైలజ, కొసనం ధనలక్ష్మి, భాస్కర్‌యాదవ్, ఎలుకొండ రాంకోటి, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గొబ్బెమ్మలతో మహిళలు